# [illegible]

చిదంబరం మీకు తెలిసే ఉండవచ్చు. ఎప్పుడూ బస్సుస్టాండుల దగ్గర, రైలుస్టేషనులోనూ కనబడుతూ ఉంటాడు. ఆడవాళ్లంటే, అందులో అందమైనవాళ్లంటే అతనికి అడ్డమైన అభిమానం .... అందుకని బస్సుల్లో ఎక్కేవాళ్లనీ, దిగేవాళ్లనీ చూసి అందులో ఒకర్ని ఎన్నుకుని ఆ అమ్మాయి యింట్లోకో, ఆఫీసులోకో పోయేదాకా అనుసరించి, దిగవిడిచి వస్తాడు. వాడిని గురించి మీకేమైనా చెడు అభిప్రాయా లుంటే వాటన్నిటినీ అవతల పారేస్తే మంచిది. వాడంత మంచివాడు మళ్లా కావాలంటే వాడి దగ్గరకే రావాలి.


వాడికేం పెళ్లి, పెటాకులు లేవనుకుంటారేమో ? నిక్షేపంలా పెళ్లి చేసుకున్నాడు. యథాశక్తి నలుగురు సంతానాన్ని పొందాడు. ఉద్యోగం పురుషలక్షణం కానక్కరలేదని రుజూ గూడా చేశాడు. ఎప్పుడూ ఉద్యోగం చేసిగాని, ప్రయత్నం చేసిగాని ఎరగడు. నాకు స్నేహితుడని చెప్పటం కాదు గాని అతనిది దాగని హృదయం. ఆ విషయం తెలియటానికి చొక్కాకి గుండీలు పెట్టుకోడు. అతనికి దూరదృష్టి గూడా ఉంది. అందుకనే కళ్లజోడు పెట్టుకుంటాడు. అతని ముందు ఒక విషయంలో ఆడవాళ్లు గూడా పనికిరారు. నోట్లో నువ్వుగింజ నానదు. ఏదన్నా విషయం తెలిసిందంటే ఎవరికన్నా చెప్పేదాకా తన్నుకుపోతాడు. నోట్లో నువ్వుగింజ ఉన్నట్లుంటుంది.

ఉద్యోగం చెయ్యకపోయినా ఏ ఆఫీసులో ఎంతమంది ఆడవాళ్లు ఏయే రకాల పనులు చేస్తున్నారో చెప్పమంటే ఒక క్షణం — అర్థరాత్రి నిద్ర లేవగొట్టి అడిగినా ఠక్కీమని చెప్పేస్తాడు. అతనికి తెలియని ఆడవాళ్లు లేరు.

ఒకసారి అతను పోతుంటే చెట్టుకింద నిలబడ్డ ఇద్దరు ఆడవాళ్లు మాటలు ఆపేశారు. 'వీరేనా చిదంబరంగారంటే' అంటూ అడిగింది. అందులో ఒకతె. చిదంబరం ముఖం మళ్లించి నోరు కొద్దిగా తెరిచి చిరునవ్వు ఒలకబోసుకున్నాడు.

పెళ్లిళ్లు అయితే ఇతన్ని పిలవకుండా వీళ్లేదు. వచ్చాడంటే పదిమంది పని చేస్తాడు. అంత పెళ్లి పందిరిలోనూ చిదంబరంగారి కోసం చూడాలంటే రెండే రెండు స్థలాలు. ఒకటి, అందమైన ఆడవాళ్లున్నచోటు. రెండు, వంటిల్లు—వంట చేసే చోట్ల ఆడవాళ్లుండటం, 'మీ రూరుకోండి .... నేను చేస్తాను ....' అని చొరవ చేసుకుని చేతిలో వస్తువు అందుకునే వీలుంటుంది, అది ఒక సరదా.





ఒకరోజు ఆఫీసులో ఫైళ్ళు తిరగేద్దామా, తొర్లేద్దామా అని ఆలోచనలో పడబోయే లోపుగా చిదంబరం ఫిరంగి గుండులా వచ్చి పడ్డాడు. పొద్దున్నే వచ్చాడంటే పెద్ద విశేషమే ఉండాలి. నా పక్కగా స్టూలు లాక్కుని కూర్చు న్నాడు.

'ఈ సంగతి మీకు తెలిసిందా .... ?!' అన్నాడు.

'ఏ సంగతి ....'

"అదే .... గోపాలాన్ని పొడిచి చంపారుట ...."

'ఏ గోపాలం .... ?' అదిరిపోయాను. మా అందరికీ తెలిసిన గోపాలం ఒకడే ఉన్నాడు. అయినా వెంటనే నమ్మలేక అడిగాను.

'మనవాడేరా లతాంగి తాలూకు మనిషి .... '

చిదంబరం పెదిమలు కొద్దిగా నవ్వుతున్నాయి. ఆ సందర్భంలో నవ్వుకు ఔచిత్యం కనుపించలేదు. అతని తీరే అంత.

'ఎవరూ .... ఏం జరిగింది .... ఎప్పుడు ...' మా చుట్టూ అప్పుడే అయిదుగురు చేరారు.

లతాంగి వెంటనే గుర్తుకు వచ్చింది.

ఆమె దగ్గరకు వచ్చినవాళ్లంతా గడ్డిపోచల్లా మాడిపోతారు. సన్నగా, చువ్వలాగా ఉంటుంది.

'కంఠీరవ మధ్య సర్పం ....' అని, 'కంఠీరవ సర్పము' అని నామాంతరాలు గూడా ఆమెను గురించి ప్రచారంలోకి వచ్చాయి. ఆ అమ్మాయి కళ్లే ప్రమాదకరంగా ఉంటాయి. ఆ చూపుల వలలో పడకుండా తిరగాలే గాని, లేకపోతే అందులో నుంచి బయటపడటం కష్టం. గుండ్రంగా, చక్రాల్లాగా, తెల్లటి తెలుపు, సన్నగా పుల్లలాగా కాశ్మీరు శిల్కు చీరెలో కదిలి వస్తుంటే విద్యుల్లత అడుగులు వేస్తున్నట్లు, అది తమ గుండెల్లో అడుగిడుతున్నట్లే ఉంటుంది. ఆ తాకిడికి ఎన్ని గుండెలనో రిపేరు చేయువలసి వచ్చింది. గాలి వస్తే కొట్టుకుపోయి ఆకాశం మబ్బుల్లో ఒక మెరుపుతీగెలాగా నిలిచిపోతుం దేమో అనిపిస్తుంది. అయితే అటువంటి ప్రమాద మేమీ జరుగలేదంటే అంత పెద్ద గాలి రాకపో వటం గూడా కొంతవరకు కారణం.

చిదంబరం జేబులో నుంచి సిగరెట్టు పెట్టె తీసి అందులో ఒకటే ఉంటే దాన్ని పెదిమల మధ్య బిగించి పెట్టె అవతల పారేసి జేబులో నిప్పెట్టె కోసం వెతుకుతున్నాడు. మా బృందంలో ఒకడు పుల్ల వెలిగించి యిచ్చి 'పొడిచి చంపే టంతవరకు ఎలా వచ్చింది ?' అని అడిగాడు.

ముందర అక్కడికి పోయి చూసివద్దామన్న

47— వ పేజీ చూడండి

# చిదంబర రహస్యం

17-వ పేజీ తరువాయి

కుతూహలం కలిగింది. 'అనుపత్రికి పోయి చూద్దాం ....' అన్నాడు ఒకడు.

గోపాలం పేరు తలుచుకుంటేనే జాలి వేసింది. చాలా మంచివాడు. ఎవరి జోలికి పోయే రకం కాదు అని అంతా అనుకునే మాటే! లతాంగి ఆఫీసులో చేరినప్పటినుంచి అతనూ మారిపోయాడు. లతాంగి నీడలా వెంట తిరిగాడు. దీపం లతాంగి. శలభం అతను. ఆఫీసులో కూర్చోలేక పోయాం.

సైకిళ్లెక్కి బయలుదేరాం.

దారిలో టీ తాగాం. చిదంబరం టీ ఆవిరిలో సిగరెట్ పొగ కలుపుతున్నాడు.

'అసలు వెంకటరావు లతాంగిని పెళ్లి చేసుకోవడం మొదటి తప్పు ....' అన్నాడు చిదంబరం.

అంతా చెవులు రిక్కించారు. చిదంబరం ముక్కు ఎగబీల్చాడు. "సరే .... పెళ్లి చేసుకున్నాడే అనుకో .... మనిషిలో కొంచెం నిగ్రహం ఉండాలి .... లతాంగిని ప్రేమించకుండా ఎవరు ఉండగలరండీ.... ? ఆ.... ? ఇంకొకళ్ళు ఇంకొకళ్ళు అయితే మరిచిపోవచ్చును. లతాంగి ఆఫీసులో చేరినప్పటినుంచి గోపాలానికి తెలుసు. చేరిన రోజు టీపార్టీ ఏర్పాటు చేయించింది ఇతనే గదా ? ఆనాటి నుంచి తన సెక్షను మార్పించుకున్నాడు. సీటు మార్పించుకున్నాడు. ఎదురుగా కూర్చుని ఆఫీసు పని మానుకున్నాడు. చివాట్లు తిన్నాడు. ఉద్యోగం ఊడేంతవరకు తెచ్చుకున్నాడు. ఆ పరిస్థితుల్లో మేనేజరు కాళ్ళు పట్టుకున్నాడు. ఎందుకని ? మీరు చెప్పండి .... వసుదేవుడు గాడిద కాళ్ళు పట్టుకున్నాడు. అవసరార్థం. గోపాలానికి ఉద్యోగం పోతుందని భయం కాదు. ఈ ఉద్యోగం లేకపోతే ఇంకోటి. కాని లతాంగిని చూడని రోజు బతకలేడు. ఈ మాట చాలామంది నమ్మరు. అది వారంనాడు .... ఆఫీసులేని రోజు. అతన్ని ఒంటరిగా గదిలో చూస్తే నా గుండె తరుక్కుపోయేది. శవప్రాయంలా కనబడేవాడు. అందులో గోపాలం తప్పేమీ లేదు. లతాంగిని సృష్టించిన ఆ దేవుడిది తప్పు ....'

చిదంబరం ఉద్రేకపడుతున్నాడు. ముఖం కొద్దిగా కందింది. 'లతాంగిని ప్రేమించకుండా ఎవరుండగలరండీ ?' అతని మాట చెవుల్లో గింగురుమంటోంది. చిదంబరం అక్కడ ఉద్యోగం చెయ్యకపోయినా రోజూ ఆఫీసుకు బస్సులో వచ్చి, పగలల్లా అక్కడా అక్కడా తిరిగి సాయంత్రం లతాంగి ఇంటికి పోయే బస్సు వచ్చే వేళకి తయారవుతాడు. చాలామంది పరోక్షంగా ఎగతాళి చేస్తే, అతను నిర్లక్ష్యంగా నవ్వటం చూస్తే ఎంత అందంగా ఉంటుందని ? జీవితాన్ని, బ్రతుకుని అందులోని అందాన్ని, ఆనందాన్ని జీర్ణించుకున్నట్లుంటుంది ఆ నవ్వు.

చిదంబరం చేతిలో సిగరెట్టు చివర దాకా కాలి చేతివ్రేళ్ల చివరలను కాల్చేదాకా వచ్చింది.

మళ్లీ బయలుదేరాం.

అనుపత్రి గేటు ముందర ఆగాం. గుండెలు గుబగుబ లాడినాయి. గోపాలం లోపల ఏ స్థితిలో ఉన్నాడో తలుచుకుంటేనే భయం వేసింది. కొద్ది దూరంలోనే పోస్టుమార్టం గది ఉంది.

'మీరు పోయిరండి .... నే నిక్కడే ఉంటాను' అన్నాడు చిదంబరం.

'మీరు రాకపోతే ఎట్లా ....' అన్నాం.

'నేను చూడలేను ....' అన్నాడు చిదంబరం. 'నిన్న సాయంకాలం నాతో నవ్వుతూ మాట్లాడాడు. ఆ జ్ఞాపకమే మిగుల్చుకుందా మనుకుంటున్నాను' సైకిలుకు చేరగిల బడ్డాడు.

'లతాంగికి వెంకటరావుతో పెళ్లయిన రోజు జ్ఞాపకం ఉందా ?'

చిదంబరం ప్రశ్న అడిగాడంటే సమాధానం గూడా అతనే చెబుతాడు.

"ఆరోజు మీరు గోపాలాన్ని చూడాల్సింది. ముఖాన కత్తివేటేసినా నెత్తురుచుక్క లేదు. తెల్లగా పాలిపోయిన ట్లున్నాడు. ఆరోజే అవ్వ

---

బంట్రోతు ఉద్యోగంకోసం వచ్చిన సుబ్బయ్య నిజాయతీని గూర్చి కంపెనీ మేనేజర్, అతడు చెప్పిన పెద్దమనిషిని అడిగాడు.

"వాడా అండీ! వాడి నిజాయతీ చాలాసార్లు ఋజువైంది. దొంగతనం చేశాడని పోలీసులు పదితడవలు కేసుపెట్టినా ఒక్కసారి కూడా వాడికి శిక్ష పడలేదు." అన్నాడా పెద్దమనిషి.

కె. దక్షిణామూర్తి (మద్రాసు)

---

కున్నా, గోపాలం జీవితం వేళ్లతో సహా పెకలింపబడిందని .... అప్పుడయినా ఉద్యోగం వదలి వెళ్లిపోతే బాగుండేదని. వెంకటరావు లతాంగికి బావ వరస. బలవంతానా పెళ్లి జరిగిందని చెప్పుకుంటారు. లతాంగిని ఉద్యోగం నుంచి మానమని వెంకట్రావు చాలా వత్తిడి చేశాడుట. ఆమె ససేమిరా అంది. ఉద్యోగంలో ఉంటే చేతిలో డబ్బులు మెసులుతాయి. పైగా .... 'చిదంబరం మా అందరివంకా సాలోచనగా చూశాడు. 'గోపాలం మీద ఆమె మనస్సులో ఏమూలయినా స్థానం ఉందేమో! లేకపోతే ఉద్యోగం కోసం అంత పట్టుదల చూపేదా ? గోపాలం ఏ కారణంగానైనా రాని రోజు, ఆఫీసుకు వచ్చిన తర్వాత సెలవు పెట్టి వెళ్లిపోయిన సందర్భాలు గూడా ఉన్నాయి. అదే వెంకటరావుకి తెలిసింది. సహించలేకపోయాడు. ఆఫీసులో పనిచేస్తున్న తరువాత మాట మంచి లేకుండా ఎట్లా పోతుంది .... ప్రమాదం లేనంత వరకు చూసీచూడనట్లు ఊరుకోవాలి ..... నన్ను డిగితే ఒకమాట చెపుతాను. సరాసరి లేనివాళ్ళు పెళ్లి చేసుకోగూడదు. అందులో అందమైన వాళ్లను అసలు చేసుకోకూడదు.... అందమైన వాళ్లని ఆరాధించాలి గాని, సన్యాసిలాగా పెళ్లి చేసుకోవట మేమిటి ? అయితే మటుకు అంత ఆగ్రహమా ? పట్టపగ్గా పొడిచి చంపెయ్యటమే ?'

చిదంబరం కనుబొమలు ఎగరవేశాడు. అనుపత్రి లోపలకు పోవటానికి ధైర్యం చాలక అక్కడ నిలబడ్డవాళ్లకి చిదంబరం మాటలు కాలక్షేపం అయ్యాయి.

అనుపత్రి బవాను, మేము దారి కడ్డంగా నిలబడ్డం చూసి, 'ఏం కావాలండీ ....' అని అడిగాడు.

'ఈరోజు పొద్దున్న కూనీ అయిందట ....'

'రోజూ అవుతూనే ఉంటాయి .... మీ కడిగేది ఎవరి సంగతి.'

'గోపాలం అని .... పాలిశె ళ్లంటాయి ....'

'ఆ పేరుతో ఎవరూ రాలేదే ....'

"నిజంగా ....!" ఆశ్చర్యం కలిగింది. అందులోనే మాకు ఆనందం కలిగింది. ధైర్యం వచ్చింది.

'నీకు గట్టిగా తెలుసా ....' అతన్ని అడిగాడు.

'నాకు గాకపోతే ఇంకెవరికి తెలుస్తుందండీ .... ఎవరూ లేరు ఆ పేరుతో .....'

ఆఫీసు నుంచి అనుపత్రికి చాలా దూరం వచ్చాం. 'కూనీ జరగలేదేమో ....!' నాలో ఆశ రేకెత్తించింది.

అక్కడనుండి గబగబా ఇన్‌పేషెంట్ వార్డు వైపు పరుగెత్తాం. బలమైన గాయం తగిలినా గోపాలం బ్రతికితే అదే పదివేలు అనిపించింది. చిదంబరం సైకిలు ముందు బయలుదేరింది.

'గోపాలాన్ని ఏ అనుపత్రికి తీసుకుని వెళ్లారో ? ఒకడు సందేహం వెలిబుచ్చాడు.

అక్కడ అనుపత్రిలో తిరిగి తిరిగి గోపాలం జాడ తెలుసుకోలేకపోయాం.

'వాళ్ల ఆఫీసుకు పోదాం అన్ని వివరాలు తెలుస్తాయి' అనుకున్నాం.

మా సైకిళ్లబారు ఆఫీసువైపు బయలుదేరింది.

ఆఫీసు గేటు ముందు నలుగురు స్నేహితులు ఎదురుపడ్డారు. వాళ్లకి వివరాలు తెలుస్తాయి. వాళ్ల ఆఫీసులోనే ఈ గొడవంతా జరిగింది. మేం వారు విస్తే లోగా నే అందులో ఒకడు "ఏమండీ చిదంబరంగారూ .... గోపాలం గురించి మీ కేమైనా తెలుసునా ....' అని అడిగాడు. దానితో మానని తల్రకిందులైంది.

'మేమూ వివరాల కోసమే తిరుగుతున్నాం' అన్నాం.

'కత్తి పెట్టి పొడిచారుట ...!'

'గోపాలం చచ్చిపోలేదా. ?'

'అబ్బే .... ! గోపాలం వెంకటరావు ఇంటికి వెళ్లాడుట .... ఇంట్లోకి అడుగు పెడుతూండగానే కత్తితో పొడిచేశాడుట ....'

"అయితే .... మీ ఆఫీసులోగాదా పొడిచింది ?"

మేం తెల్లబోయాం.

వాళ్లింటికి పోతేనేగాని వివరాలు తెలియవు.

# మీ అందానికి మంచిదారి



మీ జీవిత విజయాలకు అందం అవుసరం. ఎండవేడికి యింకా యితరకారణాలవల్ల ముఖం క్రమేపి నల్లబడి, ముదిరూపువస్తుంది. గ్లోరియా అనేద్రవముయొక్క అద్భుత సౌందర్య పోషకశక్తి మీ ముఖంలోని అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి ఆకర్షణీయమయిన లేతదనాన్ని తెస్తుంది. మీ అందం దినాదినాభివృద్ధి అవడానికి నెలకు అధమం కొన్నిసార్లు అయినా గ్లోరియా అనే సౌందర్య పోషక ద్రవాన్ని వాడండి. ముఖంమీద మొటిమలను వాటి మచ్చలను, ముడతలను, నమ్మకంగా పోగొట్టి ముఖాన్ని తెలుపుచేసి, కాంతిని, అందాన్ని తెచ్చును. మొదటి పూతకే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్ని యిస్తుంది. ఒకసారి వాడి చూస్తే మీరెప్పుడూ విడువరు. అన్నిషాపులలో దొరకును.

జనితా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)

రుధి షాపెప

## తుషార్ వంటింట్లో వుంటే ఇంట్లో అంతా ఆరోగ్యమే

తన కుటుంబంలోనివారి ఆరోగ్యం వారు తినే ఆహారం పై ఎక్కువగా ఆధారపడుతుందని వివేకి అయిన ప్రతి తల్లికి తెలుసు. వంట చేయుటకు సరైనది తుషార్ – ఏ, డి, విటమినులతో ప్రసిద్ధి కెక్కిన వనస్పతి అని కూడా ఆమెకు తెలుసు.






# తుషార్

ఏ, డి, విటమినులుగల వనస్పతి

తుంగభద్ర ఇండస్ట్రీస్ లి., కర్నూలు

ASP/TI.J.


# చిదంబర రహస్యం

'ఏంజరిగిందట!' వాళ్ళని అడిగాం.

'లతాంగి మీకు తెలుసుగదా....ఈ రోజు వుట్టిన రోజు....గోపాలాన్ని ఇంటికి ఆహ్వానించిందట..... అతను అక్కడికి చేరగానే ఇలా జరిగింది. అసలు ఒక విషయం ఉందిలే....గోపాలం లతాంగి మొన్న మొన్నటిదాకా కలిసి తిరిగారుగా...పెళ్ళి అయిన తర్వాతకూడ గోపాలం అదేచొరవ చూపించాడు.... సినిమాకు రమ్మని బలవంతంచేసి...ఆఫీసునుంచి ఇంటికిపోయేటప్పుడు వెంట నడిచి..అవసరంఉన్నా, లేకపోయినా లతాంగి టేబులు దగ్గరకువచ్చి ముందుకు వంగి మాటాడటంలాంటి పనులు చేస్తుండే వాడు. ఈ సంగతి వెంకట్రావుకి తెలిసిందన్నప్పటి నుంచి లతాంగి విసుక్కోవటం మొదలుపెట్టింది. రిపోర్టు చేస్తానని బెదిరించింది. ఉండిఉండి లతాంగి పిట్టు వచ్చినదానిలాగా మాట్లాడటం గోపాలానికి ఆశ్చర్యం కలిగించింది. వెంకట్రావు మొన్నోసారి లతాంగినిమందలించే ఉద్దేశంతో ఉన్నాడని తెలుసుకుని ముందుగా గోపాలంమీద కంప్లెయింటు చేసిందట. తర్వాత కత్తిపెట్టి పొడవటం....ఈ గందర గోళం జరిగింది.....

చాలా ఆందోళన జరిగింది. గోపాలం బ్రతికే ఉన్నాడని తెలిసి మా మనసులు తేలిక అయినాయి. చిదంబరంతో కలిసి బయలుదేరాం. కొద్దిగజాలు వెళ్ళామో, లేదో లతాంగి ఎదురయింది. ముఖం గంభీరంగా ఉంది. మాలో ఎవరికీ పరిచయంలేదు. ఆమెను వివరాలు ఏమనిఅడుగుతాం? ఏమీ జరుగు నట్లు ఆమె ఆఫీసుకు రావటం విపరీతంగానే ఉంది. గంటఆలస్యం అయింది. ఎంత నిగ్రహం మనిషికి?

చిదంబరం ముందుకువచ్చి 'నమస్తే,' అన్నాడు. లతాంగి తలపైకెత్తి మెల్లిగా నమస్కరించి మావంక అనుమానంగా చూస్తూ ముందుకు సాగిపోయింది.

లతాంగి ఇంటిముందుగా మాసైకిళ్ళపోనిచ్చాం. ఇంట్లో చడీ చప్పుడూ లేదు. చిక్కుచిక్కు మంటూ ఉంది. వెంకట్రావు లేడు. అక్కడే కాసేపు తార ట్లాడాం. మాలో ఆవేదన ఇలా పరవళ్ళు తొక్కు తుంటే అక్కడ ఎవరికీ చీమ కుట్టినట్లున్నా లేకపోవటంతో చికాకు ఎక్కువయింది. గోపాలం ఎక్కడున్నాడో ఏపరిస్థితిలో ఉన్నాడో ఊహకు అందకుండా ఉంది.

మళ్ళీ కాఫీ హోటల్లో చొరబడి టీతాగుతూ 'ఇప్పుడు ఏమిటి చెయ్యడం' అని చర్చకు దిగాం. చిదంబరం దిగులుగా కనబడ్డాడు. గోపాలం స్నేహితుల ఇళ్ళకుపోయాం. వాళ్ళంతా ఆఫీసులకు పోయారు. ఇంటిదగ్గర వెంకట్రావు కనబడలేదు. "అరెస్టు చేసి తీసుకుని పోయి ఉండవచ్చు" అన్నాడు చిదంబరం. ఇటువంటి సరైన ఆలోచనలు చిదంబరానికే తడతాయి.

పోలీస్టేషను దగ్గరకు పోయాం.

'గుడ్ మార్నింగ్ సార్........'

ఆఫీసులో 'సార్....సార్' అని పిలవటంవంటికి పట్టిపోయింది. ఆపిలుపుకు పోలీసుతోపే సర్దుకుని విని ఐద్నాడు.

'ఏం కావాలి సార్ ...'

'గోపాలం సార్ . '

'ఏ గోపాలం సార్ . '

'మా గోపాలం సార్ . .'

'ఏమయింది సార్. .. '

'ఖూనీ అయిందిట సార్. ...'

పోలీసు అదిరి పడ్డాడు అతని పెదవులు, మీసాల చివళ్ళ వణకటం అందరికీ కనబడేట్టుగానే ఉంది.

'నిజంగా ఖూనీ అయిందా సార్.... ఎంతపెద్ద మాట విన్నాను సార్ ..రండి లోపలికి రండిసార్' అన్నాడు

లోపల సబిన్‌స్పెక్టరున్నాడు అతనికి మీసాలు లేవు. అతనితో మాగొడవచెప్పాం 'మీరు ఎట్లాగయినా మాగోపాలం ఆచూకీ తియ్యాలి ..మా ప్రాణ స్నేహితుడు ...' అన్నాం. ఏదోరకంగా పదిమంది నోళ్లలో పడ్డవాళ్లంతా మాకుస్నేహితులే!

'మీకు ఖూనీ అయినట్లుగా ఎట్లాతెలుసు...... ముందుగా ఆవర్తమానం ఎవరుతెచ్చారు . ...?

ప్రశ్నల ముందు నిలబడటానికి అంతా జంకారు.

'మాచిదంబరంగాడండి .' చిదంబరాన్ని ముందుకు తోశాం.

'ఖూనీ ఎక్కడ జరిగిందిసార్. ...'

'వాళ్లింట్లోనండి .... '

'వాళ్ల అంటే ఎవరు ... ?'

'ఖూనీ చేసిన వెంకట్రావుఇంట్లో .....'

'మీరు కళ్లారా చూశారా ... '

'నేనక్కడ వుంటే ఖూనీ జరగనిస్తానా సార్ ...' చిదంబరం సమాధానానికి మా అందరికీ గర్వం కలిగింది

'ఒరే దాని ఆచూకీ మేం తీస్తాం మీరువెళ్లండి'

మమ్మల్ని అక్కడ ఉండిపొమ్మంటాడేమో అని భయపడ్డాంగాని, అటువంటి ఇరకాటంలో చిక్కుకోనందుకు దేవుణ్ణి తలచుకున్నాం అంతా తలొకపక్కకీపోయి గాలించి మళ్లీ గంటలో ఒక చోట కలుసుకుందా మనుకున్నాం చిదంబరం నాతోపాటు వచ్చాడు.

సైకిలు చక్రాలు దొర్లుకుపోతున్నాయి

'మగతనం ఉంటే పబ్లిగ్గా కొట్టాలిగాని...... ఇంటికి పిలిచి కత్తిపెట్టి పొడవటమా . .' అన్నాడు చిదంబరం. అతను అన్నదానికి అవును . .' అనడం తప్ప చేయగలిగిందేమీ లేదు ఎండ చురుక్కుమంటోంది అక్కడగాలి సుడులు తిరుగుతూచెత్తా చెదారాన్ని గుండ్రంగా తిప్పి పైకి ఎగరవేస్తోంది.

'ఆడవాళ్లని ఎవరూ అర్థంచేసుకోలేరు .' చిదంబరం మళ్లీ సంభాషణకు దిగగాడు అందులో అందమైన వాళ్లతో మరీకష్టం ..'

మాటలు పొంతుండగానే లతాంగి పనిచేస్తున్న ఆఫీసుగేటు వచ్చింది

'అసలు ఈసంఘటన నీకు ఎలా తెలిసింది.క? నాసంశయం వెళ్ల బుచ్చాను. చిదంబరం నావంక అనుమానంగా చూసి 'అబద్ధం కల్పించానమకుంటున్నావా. .?' అన్నాడు చేతిలో సైకిలు లేక పోతే చెవులు మూసుకో వలసినంత అభాండం. 'అదికాదు నాఉద్దేశం.. మళ్లీవాళ్లదగ్గరకే పోతే పూర్తివివరాలు తెలుస్తాయేమోనని! .' అన్నాను

'సుబ్రహ్మణ్యం చెప్పాడు.. గోపాలం వాళ్లింటికి వెళ్ళడం తను స్వయంగా చూశాడట......'

లతాంగి ఆఫీసు వరండా చివర నడిచివస్తూ కనబడింది. ఒక్కసారిగా బ్రేకులువేసి సైకిళ్లు దిగాం....

'ఏమయితే అయింది. లతాంగినే అడుగుతాను ఇంక ఈ సస్పెన్సు భరించలేను ...' అన్నాడు చిదంబరం. సైకిళ్లు స్టాండులో పెట్టాం. మెల్లిగా వరండావైపు తిరిగాం

లతాంగి గళ్లచీరెకట్టింది. చుక్కల రవికె తొడిగింది. చెవులకు రింగులు. వదులుగా వేసుకున్నా జడలో రెక్కలుసగం వూడిన గులాబి వ్రేళ్లాడుతోంది.

చిదంబరం ముందుకువెళ్లి 'నమస్తే' అన్నాడు . లతాంగి పెదవు విప్పకుండా నమస్కరించి సాగిపోతోంది.

'మీతో కొంచెం మాట్లాడాలి.. ..'

'........ ... ... ...'

"మా ఆవిడకు అదేం జబ్బో గాని ఎప్పుడూ తనలో తను గొణుక్కుంటూ ఉంటుందిరా" సుదర్శనం తన మిత్రుడితో చెప్పుకున్నాడు

"మా ఆవిడా అంతేరా! పైగా ఆ మాటలు నేను వింటున్నాననుకుంటుంది!" మిత్రుడు తన గోడు కూడా వెళ్ళబోసుకున్నాడు.

కోణంకి హేమభూషణం (చిత్తూరు)

'మీరు క్షమించి నేనడిగినదానికి సమాధానం చెప్పాలి.....'

లతాంగి తలెత్తి చూసింది.

'గోపాలం సంగతి.. ...'

'ఏమిటి... ..'

'అదే......వెంకట్రావుగారు . '

'. ........ .......... .. ... '

'గోపాలానికి బాగా గాయం అయిందట.. ..'

'అవును .. .'

'ఎక్కడున్నాడు ఇప్పుడు .. .'

'. ...... .... .. . ... . ?'

'మీకు తెలుసునేమో అని. '

లతాంగి విసవిసా నడిచిపోతుంటే వెనకాల చిదంబరం ప్రశ్నలవర్షంతో సాగుతున్నాడు.

'దీని కంతటికి మీరే కారణం .....' చిదంబరం గద్దించి మాట్లాడాడు చివరకు

'మర్యాదగా మాట్లాడండి . ...?' లతాంగి ముఖం తీవ్ర రూపం దాల్చింది. ఆమె ముఖానికి ఆగ్రహంకూడా అలంకారంగానే ఉంది.

'ఇంకా ఏంమర్యాద .....? మీరు ఆయన్ని ఇంటికి ఎందుకు పిలవాలి?....పిలిచి ఇంత ఘోరానికి ఎందుకు తలపడాలి ...లతాంగి కంగారుపడింది.

'చెప్పండి.... గోపాలం ఎక్కడున్నాడో చెప్పండి.'

'నాకేం తెలియదు ... మీరిట్లాగొడవ చేశారంటే పోలీసు రిపోర్టు యియ్యాల్సి ఉంటుంది......'

'మీకాశ్రమ అక్కర్లేదు .... మేము రిపోర్టు ఇచ్చే వస్తున్నాం... '

లతాంగి తెల్లబోయింది.

'దేనికయినా ఒక హద్దుఉండాలి....అందమైన వస్తువుల్ని ప్రేమించటానికి అందరికీ హక్కువుంది... ప్రేమను అర్థంచేసుకోలేనివాళ్లు అందంగా పుట్టటం మహాపాతకం .' చిదంబరంగొంతు బిగ్గరగా వచ్చేటప్పటికి నాకు కొంచెం భయం వేసింది. దూర దూరంగా నిలబడ్డవాళ్లు దగ్గరకు చేరారు. 'ఏమయింది ఏమయింది ..' అని అడిగారు. లతాంగి అవమానంతో తల వంచుకుని నిలబడింది. ముఖం ఎర్రగా కందింది

'ఏమండి చిదంబరంగారూ....' ఒకతను పలుకరించాడు 'మీ ధోరణి నేను చాలాకాలం నుంచీ చూస్తున్నాను . . ఆడది ఒంటరిగా కనబడితే అలుసుగా వుందా....?' అతను హుంకరించాడు. దేశంలో ఆడవాళ్ల గౌరవం కాపాడే బాధ్యత తీసుకున్నట్లు పోజు పెట్టాడు.

'ఎవరునువ్వు.... జాగ్రత్తగా మాట్లాడు......?' చిదంబరం ముక్కు పుటలు ఎగరవేశాడు.

'నేనెవర్నో చెప్పాలేం .. ముందు నువ్వు ఎవడివిరా . . ?'

అతను ముందుకువచ్చి చిదంబరం చొక్కాకాలరు పట్టుకున్నాడు. చిదంబరం తెల్లబోయి ఒక్క క్షణంలో సర్దుకుని అతని మీదకుదూకాడు.

'నన్ను 'రా' అని పిలుస్తావుటరా......డొక్కచీల్చేస్తాను.......'

హీరో, విలను ముష్టియుద్ధం చేస్తుంటే చూస్తూ నిలబడే హీరోయినులాగా ఉంది లతాంగి. మిగిలిన ఉద్యోగులు ప్రేక్షకుల్లా నిలబడ్డారు. వాళ్లని విడదీద్దామని ఉందిగాని, చిదంబరమే గెలుస్తాడన్న ధైర్యం నన్ను ఆపింది అతను కలియబడ్డాడు. చిదంబరం అతన్ని బలంగా ఒక్కతోపు తోశాడు. అతను కిందపడిపోకుండా స్నేహితులు పట్టుకున్నారు. వాళ్ల చేతుల్లోనుంచే 'నిన్నేం చేస్తానో చూడు . .' అంటున్నాడు

'ఏమిటిరా నువ్వుచేసేది .... సన్నాసీ. ..మాగోపాలన్ని కత్తిపెట్టి పొడిచేస్తే ఏమీచెయ్యలేక వాజమ్మల్లా కూర్చున్నారు .... నన్నేమిటో చేస్తాడట.. .. !'

అంతా ఒక్కసారి నిశ్చబ్దులయ్యారు.

'గోపాలాన్ని పొడిచారా ..' దెబ్బలాటకు వచ్చినవాడే ముందుకు వచ్చి అడిగాడు .

లతాంగి అక్కడ నిలబడలేకపోయింది ఏడుస్తూ జేబు రుమాలుతో కళ్లు అద్దుకుంటూ రిక్షాఎక్కి వెళ్లి పోయింది

'ఎక్కడున్నాడు గోపాలం ?'

'అది తెలియకే వెతుకుతున్నాం . .'

గుంపులో నుంచి ఒకడు ముందుకు వచ్చాడు.

'ఇందాక నాకు కనబడ్డాడు ' అన్నాడు అంతా అతన్ని చుట్టుముట్టారు ..' గాలి రానీయండి ... గాలి రానీయండి .. 'అన్నారు కొందరు ' ఇందాక రిక్షాలోపోతూ కనబడ్డాడు దెబ్బతగిలిందని కట్టు కట్టించుకుని వస్తున్నానని అన్నాడు ...ముఖం దాచుకుని ఉన్నాడు —'




AGENTS FOR ANDHRA
ఆక్మీ ట్రేడ్ ఏజన్సీస్
విజయవాడ-1

# చిదంబర రహస్యం

'అట్లాగయితే ఇంటి దగ్గరే ఉంటాడు....'

'కత్తిపోటు బలంగా తగల్లేదు....బ్రతికాం....'

'ఎవరు పొడిచింది....'

'లతాంగి మొగుడు....'

'వెంకట్రావా....?

అసలు ఏం జరిగిందో అంతుపట్టలేదు. గోపాలం ఇంటికి పోవటానికి ఖాయం చేసుకున్నాం. సైకిళ్ళ ఎక్కి బయలుదేరబోతూ మా ఆఫీసుకు సెలవుచీటి పంపాను. దారిలో సుబ్రహ్మణ్యం కలిశాడు. చిదంబరానికి వాడిని చూడటంతోటే ప్రాణం లేచి వచ్చింది. గోపాలాన్ని పొడిచి చంపారని చిదంబరంతో చెప్పింది ఇతనే.

'గోపాలం బ్రతికే ఉన్నాడు....' అన్నాడు సుబ్రహ్మణ్యం.

'వాడు బాగానే ఉన్నాడుట....తిరగలేక వచ్చింది మేమే...' అన్నాడు చిదంబరం.

'అంత అవస్థెమొచ్చింది....' అన్నాడు సుబ్రహ్మణ్యం.

'తెలిసినవాళ్లతో పని.. గోపాలం నాకు స్నేహితుడు తెలుసా......'

'ఏమిటి స్నేహితం....? లతాంగి వ్యవహారంలో చిక్కుకోవటమేగా నీ స్నేహితం....సరే వస్తాలే.... వేరే పనుంది నాకు....'అంటూ సైకిలు తొక్కుకుంటూ వెళ్లిపోయాడు.

'కొంతమంది మనుష్యులకు జ్ఞానం ఉండదు..' అన్నాడు చిదంబరం.

'అవును......' అన్నాను.

గోపాలం ఇంటికి వెళ్లాం. వాకిట్లో అరుగుమీద కుక్క రొప్పుతోంది. కిటికీపై తలుపులు ఓరగా ఉన్నాయి. దర్వాజా కర్టెనులోనుంచి మనుష్యులు లీలగా కనబడుతున్నారు. సైకిలుకు స్టాండువేసి చిదంబరం కిటికీదగ్గరకువెళ్లి తొంగి చూశాడు. గోపాలం చాపమీదకూర్చుని గోడకు ఆనుకున్నాడు. చేతికింద దిండువుంది. పక్క లతాంగి కూర్చుని విసురుతోంది. చిదంబరం ముఖం పాలిపోయింది. గబుక్కున వెనక్కు వచ్చాడు.

'ఆడవాళ్లు ఎవరికీ అర్థంకారు.... ఇంటికిపిలిచి అంతఘోరానికి తలపడి ఇప్పుడు ఇక్కడకు వచ్చి పరిచర్య చేస్తోంది....శరత్, చలం నవలలు చదివి మనవాళ్లు మరీ పాడయిపోయారు....నవలల్లో మనుష్యుల్ని అనుసరిద్దామనేగాని బ్రతుకువిలువలు తెలుసుకోలేరు...' అన్నాడు చిదంబరం. ఏమిచెయ్యటానికి తోచలేదు.

'ఇప్పుడేమిటి చెయ్యటం......'

'చెయ్యటాని కేముంది....కందకులేని దురద కత్తిపీటకా?....మనకెందుకు పోదాం....'

'పోదాం పద....' సైకిళ్ల ఎక్కబోతుంటే వెంకటరావు ఎదురయ్యాడు.

'మీరేగదూ చిదంబరంగారంటే....'అన్నాడు.

'అవును......'

'ఆఫీసులో ఏమిటో గడబడ చేశారట....నాసంగతి మీకు బాగా తెలియదేమో?'

'ఇప్పుడిప్పుడే తెలుస్తోంది....లతాంగి మీ భార్యని నాకు తెలుసు....గోపాలానికి మీ భార్యా భర్తలకీ ఉన్న పరిచయాలు తెలుసు....'

'ఏమిటోయ్ నీకు తెలిసింది....?' వెంకటరావు ముందుకు తూగాడు. 'నీకంటే ఎక్కువ తెలుసు నాకు....కట్టుకున్న భార్య మాటలు నమ్మి దురాగతానికి దిగినా.... కట్టుకున్నభార్య పరాయి వాడికి పరిచర్య చేస్తుంటే నోరు మూసుకున్నా నీకే తగింది....'చిదంబరం ఆవేశంగా మాట్లాడటం, వెంకటరావు సింహంలా మీదకుదూకి చిదంబరం చెంప చెళ్లుమనిపించటం ఒక్కసారే జరిగినాయి.

'ఏమిటిరా నువ్వు కూసినకూత....?' అతను మళ్లా దెబ్బ వెయ్యబోతుంటే నేను అడ్డుపడాల్సి వచ్చింది. 'పైగా పోలీసు రిపోర్టు ఇస్తావూ....?' ఆతన్ని పట్టుకోవడం కష్టమయింది..

'మా కుటుంబ వ్యవహారాల్లో జోక్యంకలుగ జేసుకున్నావంటే ప్రాణంతీస్తాను....' వెంకటరావు మాటలతాకిడికి చిదంబరం వెనక్కి తగ్గాడు.

ఈ గడబిడకు గోపాలం గదినుండి బయటకు వచ్చాడు. లతాంగి వెనకాలగా వచ్చింది. వెంకటరావు 'ధూ' అని ఉమ్మేసి గోపాలం దగ్గరకు వెళ్లాడు. ఎట్లా ఉందిరా.... అని అడిగాడు. చిదంబరం నివ్వెరపోయాడు.

'కొంచెం మంటగా ఉందిరా....' అన్నాడు గోపాలం' వీళ్ల స్నేహం నాకే విపరీతంగా తోచింది. గోపాలంతో కొద్దిపాటి పరిచయం ఉంది నాకు.

'గోపాలం గారూ....ఆకట్టేమిటి....' చొరవ చేసుకుని అడిగాను.

'మా వెంకటరావు ఇంట్లో పొద్దున కాలుజారి పడ్డాను. కత్తిపీటమీద పడటంతో కొద్దిగా' గాయం అయింది.....'

'మీకు దారిలో సుబ్రహ్మణ్యం కలిసాడా.....

'ఆసుపత్రినుంచి వస్తుంటే కలిసాడు.... ఇట్లా అయిందని చెప్పాను....'

కత్తిపీట, కత్తిపోటులా వినిపించి ఉండాలి చిదంబరానికి. అతను నావెనకాలగానే నిలబడ్డాడు. లతాంగి వంక కొరకొర చూస్తున్నాడు.

'ఇతనే అన్నయ్యా....ఆఫీసులో గొడవ చేసింది...' అంది లతాంగి గోపాలంతో. చిదంబరం నెత్తిన పిడుగు పడ్డట్లయింది.

'మీరు బంధువులేనా....' పీకుతున్న సంశయాన్ని కక్కేశాను.

'అవునండీ....లతాంగి.... మాబాబాయి కూతురు అన్నాడు గోపాలం.

చిదంబరం మళ్లీ తెల్లబోయాడు. కళ్లజోడు తీసి జేబులో పెట్టుకుని, చొక్కాకి గుండెలు పెట్టుకుని, నోట్లో నువ్వగింజ ఉన్నట్లుంటే ఉమ్మేసి నాతో చెప్పకుండా సైకిలెక్కి వెళ్లిపోయాడు, చిదంబరానికి ఈ దెబ్బతో బుద్ధిరావచ్చు అనుకున్నా.

మర్నాడు ఆఫీసుకు వెళ్లేటప్పటికి మాగదిలో పదిమంది గుంపులుగాచేరారు. చిదంబరం వాళ్ల మధ్య నిలబడ్డాడు.' లతాంగి....గోపాలం చెల్లెలుట మీకు తెలుసా....' అని అడుగుతున్నాడు. ★